క్లుప్తంగా

నేడు బిట్రగుంటలో ఆగనున్న 'వందేభారత్'

బిట్రగుంట: సికింద్రాబాద్ నుంచి తిరుపతికి శనివారం నుంచి ప్రారంభం కానున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ (రైలు నంబర్ 02701)ను సందర్శకుల కోసం బిట్రగుంట స్టేషన్‌లో కొద్దిసేపు నిలపనున్నారు. ఉదయం 11.30 గంటలకు సికింద్రాబాద్‌లో బయలుదేరే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ సాయంత్రం 6.40 గంటల ప్రాంతంలో బిట్రగుంట చేరుకోనుంది. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, స్థానికులు వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు ఘనస్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

14న శ్రీనివాస కల్యాణం

ఉదయగిరి: మండలంలోని గండిపాళెం జలాశయం ఆవరణలోని సిద్ధేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 14న శ్రీనివాస కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటేశ్వరస్వామి జన్మనక్షత్రమైన శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకొని లోక కల్యాణార్థం ఈ కల్యాణ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కల్యాణోత్సవంలో పాల్గొనే దంపతులు ఈ నెల 11వ తేదీలోపు ఆలయ అర్చకుని వద్ద పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

సీతారామ కల్యాణ వైభోగం



కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్న కామేపల్లి దంపతులు

వరికుంటపాడు: మండలంలోని జడదేవిలో శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా శుక్రవారం కోదండరామస్వామి ఆలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవం జరిగింది. వరికుంటపాడు పీఏసీఎస్ అధ్యక్షుడు కామేపల్లి వెంకటరత్నం, సర్పంచ్ పద్మ దంపతులు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం, గ్రామోత్సవం నిర్వహించారు. వరికుంటపాడులో శ్రీరామనవమి నవమి ఉత్సవాలు శుక్రవారంతో వైభవంగా ముగిశాయి. ఆలయ ఆవరణలో గ్రామస్తులు, యువకులు వసంతోత్సవ కార్యక్రమం నిర్వహించారు.

జగనన్నే మా భవిష్యత్‌ను జయప్రదం చేయండి

జలదంకి: జలదంకి పంచాయతీ టెంకంవారి పాళెం, నెహ్రూనగర్ కాలనీల్లో శనివారం ఉదయగిరి నియోజకవర్గ పరిశీలకులు మెట్టుకూరు ధనుంజయరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించనున్న జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చేవూరు జనార్దన్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభించే జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే



చేజర్ల: మండలంలోని మాముడూరు మసీదులో రంజాన్ మాసం సందర్భంగా ముస్లింతో కలిసి ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి శుక్రవారం రాత్రి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. మసీదుకు వచ్చిన ఎమ్మెల్యే మత పెద్దలతో కలిసి దువా చదివి అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

సంగం: సంగం బస్టాండ్ సెంటర్‌లో కారు స్టాండ్ యూనియన్ నాయకులు ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని శుక్రవారం ఎస్సై నాగార్జునరెడ్డి ప్రారంభించారు. స్థానిక ప్రజలకు, ప్రయాణికులకు మజ్జిగను అందించారు. వేసవి దృష్ట్యా బస్టాండ్ సెంటర్‌లో ప్రయాణికులు తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కారు స్టాండ్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ నేతలతో వంటేరు మంతనాలు



వింజమూరు (ఉదయగిరి): మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి శుక్రవారం వింజమూరులో పలువురు వైఎస్సార్‌సీపీ నేతలను కలిసి తాజా రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు. అధిష్టానం తనకు అవకాశం కల్పిస్తే నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలకు సేవ చేస్తానన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కావలి నియోజకవర్గంలో అంతర్భాగంగా ఉన్న కలిగిరి, జలదంకి, కొండాపురం మండలాల్లో చేసిన అభివృద్ధి పనులను నేతలకు వివరించారు. ఆయన వెంట వింజమూరు జెడ్పీటీసీ గణపం బాలకృష్ణారెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు మలిరెడ్డి విజయ్‌రెడ్డి, గణపం రమేష్‌రెడ్డి ఉన్నారు.

'జగనన్నే మా భవిష్యత్తు'

- పథకాలన్నీ ప్రజలకు వివరించడమే లక్ష్యం
- నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం
- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



కావలి: ప్రజల అనుమతితో వారి ఫోన్‌కు సీఎం స్టిక్కర్ అతికిస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం లక్ష్యంలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడంతో పాటు ప్రజాభిప్రాయాన్ని కచ్చితంగా తెలుసుకునే ప్రయత్నమని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తన ఇంటి నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఐదు ప్రశ్నలతో కూడిన 'పీపుల్స్ సర్వే' నిర్వహించి వివరాలను 'ప్రజా మద్దతు' పుస్తకంలో నమోదు చేయించారు. మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టిక్కర్‌ను సింహద్వారానికి అతికించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో 14 రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమం ద్వారా ముఖ్య నాయకులు, గృహసారథులు ప్రతి ఇంటినీ పలుకరించనున్నట్లు వివరించారు. ప్రభుత్వానికి మద్దతు తెలిపిన ప్రజల నుంచి 82960 82960 నంబర్‌కు మిస్డ్‌కాల్ ఇప్పించనున్నట్లు వివరించారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన 46 నెలల్లో దేశంలో ఎక్కడా అమలు చేయని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు గుర్తు చేశారు. ప్రజల జీవన ప్రమాణాలు, స్థితిగతులను గణనీయంగా మార్చేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి విపరీతమైన మద్దతు లభించిందన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలన్నీ మా నమ్మకం నువ్వే జగన్ అనే భరోసాతో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వానికి, సీఎంకు ప్రజల్లో వస్తున్న మద్దతు చూసి తట్టుకోలేని టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, పచ్చ పత్రికలు తప్పుడు కథనాలతో పైశాచికానందం పొందుతున్నాయని దుయ్యబట్టారు.

సామాన్యుడు గర్వించేలా పాలన

రాష్ట్రంలోని ప్రతి సామాన్యుడు సగర్వంగా చెప్పుకునేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శక పాలన అందించారని ఎమ్మెల్యే అన్నారు. టీడీపీ హయాంలో మాదిరి కార్యకర్తలకు దోచిపెట్టకుండా ప్రజలకు అవసరమైన పథకాలు విస్తృతంగా అమలు చేసినట్లు వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకున్నా, కోవిడ్ కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదురైనా లెక్క చేయకుండా 46 నెలల కాలంలో దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజలకు అండగా నిలిచారన్నారు. పేదలకు భారీ వెంచర్లలో నివేశన స్థలాలు అందచేయడమే కాకుండా పక్కా ఇళ్లు కట్టించి రిజిస్ట్రేషన్లు చేయించడం, ఇంటి వద్దకే పింఛన్లు, రేషన్ సరుకులు అందించడం, సచివాలయాలు, వలంటీర్ల ద్వారా ప్రతి పథకాన్ని పేదల ముంగిటకే తీసుకువెళ్లడం, రైతు భరోసా కేంద్రాల ద్వారా అన్నదాతలకు అండగా నిలవడం, నాడు–నేడు ద్వారా పేదల పిల్లలకు కార్పొరేట్ విద్యను అందించడం, విద్యాదీవెన, వసతి దీవెన, అమ్మఒడి పథకాల ద్వారా ప్రతిపేద విద్యార్థికి సొంత అన్నలాగా మారడం, ఆసరా ద్వారా అక్కచెల్లెమ్మలకు ఆర్థిక సాధికారత కల్పించడం, తదితర పథకాలు జగన్ పాలనా దక్షతకు నిదర్శనమని కొనియాడారు.

చీకటి పాలన తలుచుకుంటే భయమే

మా భవిష్యత్ నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా గత ప్రభుత్వ పాలనకు, ప్రస్తుత ప్రభుత్వ పాలనకు మధ్య తేడాను వివరిస్తుండగా ప్రజలు టీడీపీ పాలనను గుర్తు తెచ్చుకునేందుకు కూడా భయపడడం కనిపించింది. టీడీపీ హయంలో జన్మభూమి కమిటీల అరాచకాల నుంచి పథకాలన్నీ దోచుకున్న వైనం వరకు ఆ పార్టీ చేసిన అరాచకాలను గుర్తు తెచ్చుకోవాలన్నా భయంగా ఉందని ఈ సందర్భంగా ప్రజలు ఎమ్మెల్యేకు చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వం.. రథోత్సవం



రథోత్సవానికి భారీగా తరలివచ్చిన భక్తులు

- ముందుగా చెన్నకేశవస్వామి కల్యాణం
- భారీగా తరలివచ్చిన భక్తులు
- కిటకిటలాడిన వింజమూరు



స్వామి వారికి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

వింజమూరు (ఉదయగిరి): చైత్ర పౌర్ణమిని పురస్కరించుకుని వింజమూరులోని శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి రథోత్సవం శుక్రవారం నేత్రపర్వంగా సాగింది. తొలుత శుక్రవారం తెల్లవారుజామున పోలీస్‌స్టేషన్ పక్కనే ఉన్న మండపం వద్ద కనుల పండువగా కల్యాణోత్సవం నిర్వహించారు. స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలిరావడంతో రథోత్సవం జనసంద్రమైంది. చెన్నకేశవస్వామి ఆలయంలో ఉదయం స్వామి వారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని రథంలో ప్రతిష్టించి కేశవ నామస్మరణతో రథం లాగుతూ భక్తులు ముందుకు కదిలారు. ఉదయం పదిన్నర గంటలకు ప్రారంభమైన రథోత్సవం యర్రబల్లిపాళెం, కొత్తూరు, నడిమూరు, వైశ్య బజారు మీదుగా ఐదు గంటల పాటు సాగింది. వేలాది మంది భక్తులు తరలిరావడంతో రథోత్సవం ముందుకు కదలడం గగనంగా మారింది. యువతీ యువకులు, చిన్న, పెద్ద తేడా లేకుండా తేడా లేకుండా రథోత్సవం ఆద్యంతం ఉత్సాహంగా, హుషారుగా పాల్గొన్నారు. భక్తులకు ఎండ తాకిడి నుంచి దాహార్తి తీర్చేందుకు అడుగడుగునా మజ్జిగ, చల్లని పానీయాలు అందించారు. ఈ రథోత్సవానికి విచ్చేసిన భక్తులకు అనేక ప్రాంతాలలో దాతలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ రథోత్సవంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కావలి డీఎస్పీ వెంకటరమణ ఆధ్వర్యంలో ఉదయగిరి, కలిగిరి, కావలి సీఐలు వి.గిరిబాబు, సాంబశివరావు, సీహెచ్ శ్రీనివాసరావు పర్యవేక్షణలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

రమణీయం.. రథోత్సవం



ఘనంగా జరుగుతున్న స్వామి వారి రథోత్సవం

జలదంకి: మండలంలోని బ్రాహ్మణక్రాకలో కొలువైన వేణుగోపాలస్వామి రథోత్సవం శుక్రవారం అత్యంత రమణీయంగా జరిగింది. ఉదయం మూలవిరాట్‌కు అభిషేకాలు, మహా మంగళహారతి, నైవేద్య సమర్పణ తదితరాలను వేద పండితులు ఘనంగా జరిపారు. అనంతరం గజ వాహనంపై స్వామి వారిని ఉంచి గ్రామోత్సవం చేశారు. రాత్రి స్వామివారి ఉత్సవమూర్తిని రథంలో ప్రతిష్టించి అశేష భక్తజనుల మధ్య రథోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శనివారం 108 కలశములతో స్వామి వారికి అభిషేకం, పుష్పయాగం, ఏకాంత సేవ కార్యక్రమాలతో ఉత్సవాలు ముగుస్తాయని నిర్వాహకులు తెలిపారు.

సంక్షేమ పాలనకు ప్రజాస్పందన వెల్లువ



మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేకపాటి



ఆత్మకూరు: 8వ వార్డు పరిధిలో జగనన్నే మా భవిష్యత్తు కరపత్రాలు అందజేస్తున్న దృశ్యం



ఆత్మకూరురూరల్: కరటంపాడులో ప్రచారం నిర్వహిస్తున్న కన్వీనర్లు, గృహ సారథులు



ఏఎస్‌పేట: హసనాపురంలో ..



సోమశిల: సోమశిలలో..

- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

చేజర్ల: ప్రతి ఇంట్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పాలనపై ప్రజా స్పందన వెల్లువెత్తుతోందని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చేజర్ల మండలం మాముడూరులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకులు సింగసాని గురుమోహన్, ప్రజాప్రతినిధులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. నియోజకవర్గంలో 2,800 మంది గృహసారథులు స్వచ్ఛందంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు, వారికేమైనా సమస్యలు ఉంటే తెలుసుకునేందుకు ముందుకొచ్చారని తెలిపారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కో–ఆర్డినేటర్లు, కన్వీనర్లు, గృహసారథులు ప్రతి ఇంట్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనపై ప్రజల స్పందన తెలుసుకోవాలని, ప్రతి ఇంటికి మా నమ్మకం నువ్వే జగనన్న స్టిక్కర్లు అందజేయాలని సూచించారు. నియోజకవర్గ పరిశీలకుడు గురుమోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి తెలిపిన విధంగా ప్రతి ఇంటికి వెళ్లి అందుతున్న సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. గృహసారథులు ఈ నెల 20వ తేదీ వరకు మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలోని గ్రామాలలోని ప్రతి ఇంటికి వెళ్లి జరిగిన అభివృద్ధి, పథకాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి పూనూరు రామనోహర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఎంపీపీ రమాదేవి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తూమాటి విజయ భాస్కర్‌రెడ్డి జెడ్పీటీసీ పీర్ల పార్థసారథి, జేసీఎస్ కన్వీనర్ బాలగంగాధర్‌రెడ్డి, నాయకులు మాలె సుధీర్‌కుమార్‌రెడ్డి, రవీంద్రనాయుడు, వైస్ ఎంపీపీ తిరుపతినాయుడు, వెంకటరత్నం, రాంబాబు, ఎంపీడీఓ విజయలలిత, తహసీల్దార్ శివకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమం

ఆత్మకూరు: గతంలో ఎన్నడూ లేని విధంగా అర్హత ఉన్న ప్రతి ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా ఏదో ఒక సంక్షేమ పథకం అందిస్తుందని దీంతో ఉజ్వల భవిష్యత్‌కు పునాదులు వేసుకునేందుకు అవకాశం కలుగుతుందని నియోజకవర్గ పరిశీలకులు ఎస్ గురు మోహన్ అన్నారు. 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమాన్ని ఆత్మకూరులో పార్టీ పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య ఆధ్వర్యంలో ఆయా వార్డుల కౌన్సిలర్లతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగసాని గురుమోహన్ మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, అమ్మఒడి, విద్యాదీవెన, పావలా వడ్డీ, పొదుపు రుణమాఫీ, వైఎస్సార్ ఆసరా, తదితర పథకాలతో ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నారన్నారు. 8వ వార్డులో కౌన్సిలర్ రాధికారెడ్డి, 17వ వార్డులో వైస్‌చైర్మన్ షేక్ సర్దార్, 7వ వార్డులో కౌన్సిలర్ సయ్యద్ నౌషాద్‌బేగం, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి జగనన్నే మా భవిష్యత్తు కరపత్రాలను అందజేయడంతో పాటు స్టిక్కర్లు, డోర్లకు అంటించారు. కన్వీనర్ బత్తిన నారాయణ, నోటి వినయ్ కుమార్‌రెడ్డి, సయ్యద్ జమీర్ పాల్గొన్నారు.

ఊరూరా 'జగనన్నే మా భవిష్యత్'

ఆత్మకూరురూరల్: మండలంలోని ఊరూరా శుక్రవారం 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమాన్ని వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు, గృహ సారథులు, సచివాలయాల బాధ్యులు రెట్టించిన ఉత్సాహంతో ప్రారంభించారు. జేసీఎస్ మండల కో–ఆర్డినేటర్ వల్లభనేని రాజేంద్ర ఆధ్వర్యంలో కరటంపాడు సచివాలయం పరిధిలోని సాతానుపల్లి, రామాపురం, తదితర గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాలను వివరించారు. అప్పారావుపాళెం, వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు పెమ్మసాని శ్రీనివాసులునాయుడు గృహ సారథులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పఠాన్ రఫీ, వల్లభనేని శేషయ్య, చంద్రా హజరత్‌నాయుడు పాల్గొన్నారు.

ఏఎస్‌పేటలో..

అనుమసముద్రంపేట: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని హసనాపురంలో ఎంపీపీ బోయళ్ల పద్మజారెడ్డి, సచివాలయ కో ఆర్డినేటర్ పులిమి వెంకట రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పాలన గురించి వివరిస్తూ కరపత్రాలను అందజేశారు. ఏఎస్‌పేటలో గ్రామ సర్పంచ్ షేక్ తాజున్నిసాబేగం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారి వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు షేక్ జిలానీ బాషా తదితరులు ఉన్నారు.

జగనన్న సుపరిపాలనకు మళ్లీ పట్టం కడదాం

సోమశిల: ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలతో సుపరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మళ్లీ పట్టం కడదాం అనంతసాగరం ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ తెలిపారు. మండల జేసీఎస్ కో–ఆర్డినేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాలపాటి నాగార్జునరెడ్డి, పెయ్యల ఈశ్వరయ్య, బత్రెడ్డి పోలిరెడ్డి, ముక్కు మస్తాన్‌గౌడ్, గుండుబోయిన సరస్వతీ, గుండుబోయిన ఈశ్వరయ్య, వెంకటరమణ, కృష్ణయ్య, సర్పంచ్ పెంచలయ్య, ఉపసర్పంచ్ మహబూబ్ బాషా, ఎంపీటీసీ సునీత తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ జగనన్నే సీఎం కావాలి



స్థానిక నేతలతో కలిసి వాల్‌పోస్టరు ఆవిష్కరిస్తున్న మెట్టుకూరి ధనుంజయరెడ్డి



కలిగిరిలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ మాల్యాద్రిరెడ్డి, మండల కన్వీనర్ రవీంద్రారెడ్డి



జీబీకేఆర్ కాలనీలో ప్రచారం చేస్తున్న సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు

ఉదయగిరి: జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో మహిళలు, యువత మళ్లీ జగనన్నే సీఎం కావాలని కేరింతలు కొడుతూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉదయగిరి వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు మెట్టుకూరు ధనుంజయరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎస్టీ కాలనీలో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జరిగింది. వైఎస్సార్‌సీపీ నాయకులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు కలిసి పలువురి ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఐదు ప్రశ్నలతో కూడిన వివరాలు సేకరించి ప్రజామద్దతు పుస్తకంలో నమోదు చేశారు. అంతకుముందు ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ధనుంజయరెడ్డి పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. దేశంలో ఏ సీఎం అమలు చేయలేని సంక్షేమ కార్యక్రమాలు జగనన్న అమలు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు అక్కి భాస్కర్‌రెడ్డి, మూలె సుబ్బారెడ్డి, చేజర్ల చలమారెడ్డి, జూపల్లి రాజారావు, గొల్లపల్లి తిరుపతి, మూలె వీరారెడ్డి, గోగుల వెంగళరెడ్డి, కల్లూరి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కలిగిరిలో

కలిగిరి: కలిగిరిలోని అంబేడ్కర్‌నగర్‌లో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమాన్ని జెడ్పీటీసీ సభ్యుడు పాలూ రు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలును వివరించారు. 'జగనన్నే మా నమ్మకం' స్టికర్లను ఇళ్లకు అంటించారు. స్థానిక నాయకులు ములకా శ్రీనివాసులురెడ్డి, మధుసూదన్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, రియజ్‌రెడ్డి, రమణారెడ్డి, ఇరిమ్మయా, తిరుపాలు, మహేష్, మస్తాన్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, శ్రీను, ప్రసాద్‌రెడ్డి, మాల్యాద్రిరెడ్డి పాల్గొన్నారు.

జీబీకేఆర్ ఎస్టీ కాలనీలో

వింజమూరు (ఉదయగిరి): వింజమూరు జీబీకేఆర్ ఎస్టీకాలనీలో శుక్రవారం రాత్రి వైఎస్సార్‌సీపీ నేతలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు కలిసి 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసం గురించి అడిగారు. ఇంటింటికీ జగనన్న ఫొటో అంటించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనరు రేవునూరు శ్రీనివాసులురెడ్డి, సొసైటీ అధ్యక్షుడు జూపల్లి రాజారావు, సర్పంచ్ నల్లగొండ్ల సుజన, ఎంపీటీసీ పురుషోత్తం, గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేయండి

- బీజేపీ స్వశక్తి కరణ్ అభియాన్ సమావేశం

ఆత్మకూరు: బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఇతర దేశాల్లో భారతదేశ కీర్తి ప్రతిష్టలు రెపరెపలాడిస్తున్న కార్యక్రమాలను వివరించి పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి అన్నారు. పట్టణంలోని త్రికోటేశ్వర కల్యాణ మండపంలో శుక్రవారం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కరటంపాటి సుధాకర్ ఆధ్వర్యంలో బూత్ స్వశక్తి కరణ్ అభియాన్ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కాకు విజయలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి వంశీధర్‌రెడ్డి, నాయకులు కె.సుధాకర్, పెంచలయ్య, కాలం బుజ్జిరెడ్డి పాల్గొన్నారు.

ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దుతాం

- ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలు ఉపయోగించుకుని ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ఆనెమడుగులో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉంటూ గ్రామీణ ప్రాంతాల్లో చిన్నచిన్న వ్యాపారాలతో ఉపాధి కల్పించుకుని ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఆనందంగా ఉన్నారన్నారు. పట్టణాలకు గ్రామీణ ప్రాంతాలు పట్టుకొమ్మలాంటివని గ్రామాలను అభివృద్ధి చేస్తే పట్టణాలు, నగరాలు అభివృద్ధి చెందుతాయన్నారు. కుటుంబం అభివృద్ధి చెందాలంటే మహిళ వల్లే సాధ్యమని మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి దిశగా దూసుకుపోతున్నారన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో కల్లబొల్లి మాటలు చెప్పేందుకు పగటి మోసగాళ్లు వస్తుంటారని, వారి మాటలు నమ్మవద్దన్నారు. మన ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందాలంటే ఒక్క జగనన్నతోనే సాధ్యమన్నారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలను తెలియజేస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే



కావలి రూరల్: పట్టణ, మండలంలోని గ్రామాల్లో శుక్రవారం గుడ్‌ఫ్రైడే క్రైస్తవులు నిర్వహించుకున్నారు. ఉదయం నుంచి చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు మనుషుల పాపాలను భరించడం కోసం సిలువ వేయబడిన రోజును గుడ్‌ఫ్రైడేగా నిర్వహించుకుంటారని బోధకులు సందేశాన్ని అందించారు.

ఉదయగిరి: మండలంలో శుక్రవారం క్రైస్తవులు గుడ్‌ఫ్రై డే జరుపుకున్నారు. ఉదయగిరి, గండిపాళెం, వెంగళరావునగర్, అప్పసముద్రం, ఆర్లపడియ, పుల్లాయపల్లి గ్రామాల్లోని చర్చిల్లో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భక్తులకు దైవసందేశం అందించారు. భక్తి గీతాలాపనలు చేశారు.

సీతారామపురం: మండలంలోని మారంరెడ్డిపల్లి, సీతారామపురం అరుంధతీయవాడ చర్చిల్లో క్రైస్తవులు శుక్రవారం గుడ్‌ఫ్రైడేను పురస్కరించుకుని వీధుల్లో తిరుగుతూ క్రీస్తు సిలువ మార్గాన్ని వివరించారు. చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఫాదర్స్ జోసఫ్ బాబు, సునీల్ పాల్గొన్నారు.

అనుమసముద్రంపేట: మండలంలో క్రైస్తవులు శుక్రవారం గుడ్‌ఫ్రైడే భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. రాజవోలు ఈఎంసీ చర్చిలో పాస్టర్ సుధీర్‌బాబు ప్రార్థనలు నిర్వహించారు. సర్వమానవళి కోసం ఏసుప్రభువు రక్తం చిందించిన రోజే గుడ్‌ఫ్రైడే అని తెలిపారు.

మర్రిపాడు: మండలంలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే భక్తి శ్రద్ధతలో జరుపుకున్నారు. స్థానిక చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భక్తులు పాల్గొని భక్తి గీలాపనలు చేశారు.

రైతులు అభివృద్ధి చెందేలా కృషి

- ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



భూహద్దురాళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి రూరల్: రైతులను అన్నీ పథకాలకు అర్హులను చేస్తూ అభివృద్ధి చేసేలా ముఖ్యమంత్రి వైఎస్ జగమోహన్‌రెడ్డి వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూ రక్ష పథకం పథకాన్ని ప్రవేశపెట్టారని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ఆనెమడుగు పంచాయతీలో జరుగుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని శుక్రవారం ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, ఆర్డీఓ శీనానాయక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పొలాల్లో బ్రిటిష్ కాలం నాటి హద్దులతో రైతులు ప్రతి నిత్యం గొడవలతో సతమతమవుతూ, ఆ భూములకు ఎలాంటి పత్రాలు లేకపోవడంతో ప్రభుత్వం నుంచి ఎలాంటి పథకాలు అందక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఈ పరిస్థితులను చక్కదిద్దేందుకు భూముల రీసర్వే చేసి భూ హక్కుదారులందరికీ పట్టాలు మంజూరు చేస్తున్నారన్నారు. ప్రస్తుతం భూముల్లో రీసర్వే చేసి వేస్తున్న హద్దురాళ్లను రైతులు ఎవరూ తొలగించవద్దని, అందరూ సహకరించాలన్నారు. రైతులకు పట్టాలు వస్తే ఆ భూముల మీద రుణాలు మంజూరు చేసుకోవచ్చునని, ప్రభుత్వ పథకాలకు అర్హులు మారుతారన్నారు. మన భూములను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. అనంతరం రైతులకు పలు సందేహాలను నివృత్తి చేస్తూ సలహాలు, సూచనలందించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.